www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 16 మార్చి 2025

5

చిత్తూరు



# కుక్కల దాడి.. మేకలు మృతి

**ప్రజాశక్తి -కార్వేటినగరం:** రేసు కుక్కలు దాడిచేసి పది మేకలను బలితీసుకున్న సంఘటన మండల పరిదిలోని టీకేఎం పేట గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు..టీకేఎం పేట గ్రామానికి చెందిన ఏసునాథ, సుందరమ్మలకు చెందిన మేకలను ఇంటి ఆవరణలో ఉంచగా రేసుకుక్కలు దాడీ చేసి ఏసునాథన్‌కు చెందిన ఆరు మేకలను, సుందరమ్మకు చెందిన నాలుగు మేకల పై దాడి చేసి గొంతు, పొట్టపై గాయపరచడంతో పది మేకలు మృతి చెందాయి. పేదరికంతో మేకలపై ఆధారపడి జీవనం గడుపుతున్నామని బాధితులు పేర్కొన్నారు. రేసు కుక్కలు దాడిలో మూగ జీవాలను కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.



కుక్కల దాడిలో మృతి చెందిన మేకలు

# వేట కొడవలితో హత్య



హత్యకు గురైన టిడిపి నాయకుడు రామకృష్ణ

**పుంగనూరులో కలకలం**

తెలుగుదేశం, వైసిపి పార్టీ నాయకుల మధ్య నెలకొన్న విభేదాలు భగ్గుమన్నాయి.. తారాస్థాయికి చేరడంతో టిడిపి నేత హత్యకు దారి తీసింది. వైసిపికి చెందిన ఓ నాయకుడు విచక్షణ రహితంగా దాడి చేసి హత్యకు పాల్పడ్డాడు..శనివారం చోటుచేసుకున్న ఈ సంఘటన పుంగనూరు మండలం చంద్రమాకుల పల్లె పంచాయతీ కృష్ణాపురం గ్రామంలో నెలకొంది...పూర్తి వివరాలు..

(మెయిన్‌లో)

## పెత్తనం కోసమే : ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

**ప్రజాశక్తి -పుంగనూరు:** గ్రామాల్లో పెత్తనం చెలాయించడం, ఆధిపత్యం కోసమే వైసిపి హత్య రాజకీయాలకు పాల్పడుతోందని పలమనేరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఎన్ అమరనాథ్ రెడ్డి అన్నారు. టిడిపి నాయకుడు హత్యకు గురి కావడంతో మండలంలోని కృష్ణాపురం గ్రామాన్ని ఆయన సందర్శించి కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేడు కృష్ణాపురంలో చాలా దారుణమైన సంఘటన జరిగిందన్నారు. హత్యకు గురైన, హత్య చేసిన వారికి ఎలాంటి ఆర్థిక, ఆస్తి సమస్యలు లేవని ఇది ఆధిపత్యం కోసమే హత్య జరిగిందన్నారు. రామకృష్ణ ఇక్కడ జరుగుతున్న విషయాలన్నింటినీ ఎప్పటికప్పుడు తనతో ఫోన్లో మాట్లాడుతున్నాడన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుసైతం ఫ్యాక్షన్ వద్దని పాలన సక్రమంగా జరగాలని అటు అధికారులకి ఇటు పార్టీ నాయకులకు పలు సందర్భాల్లో సూచించినట్లు చెప్పారు. గడచిన ఐదేళ్లలో వైసిపి వాళ్లకి అంటకాగిన పోలీసు వ్యవస్థ ఇప్పటికీ వారిలో మార్పు రాకపోవడం వారిపై పై స్థాయి అధికారులపై చర్య తీసుకోవాలన్నారు. ఈ సంఘటనపై సంబంధిత అధికారులపై వెంటనే సస్పెన్షన్ చర్య తీసుకోవాలన్నారు. ఇప్పటికీ తన సొంత నియోజకవర్గంలో ఎస్ఐలు వైసీపీకే వంత పాడుతున్నారన్నారు. ఈ సమావేశంలో టిడిపి పుంగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి, రూరల్ నాయకులు మాధవరెడ్డి, మధుసూదన్ రాయల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

## సిఐపై సస్పెన్షన్ వేటు

**ప్రజాశక్తి -పుంగనూరు:** పుంగనూరు అర్బన్ సిఐ శ్రీనివాసులు పై సస్పెన్షన్ వేటు పడింది. పుంగనూరు మండలం చంద్రమాకులపల్లి పంచాయతీ కృష్ణాపురం గ్రామంలో టిడిపి నాయకుడు కాకతీయ రామకృష్ణ హత్యకు గురి కావడంతో దీనికి బాధ్యత వహిస్తూ సిఐని సస్పెండ్ చేసినట్టు సమాచారం. ఇదే కేసులో సుబ్రహ్మణ్యం కానిస్టేబుల్ కూడా సస్పెండ్ చేసినట్టు తెలిసింది. గత 15 రోజులు క్రితం కాకతీయ రామకృష్ణ వైసీపీకి చెందిన కే వెంకటరమణ, గణపతి, మహేష్, త్రిలోక్ తో ప్రాణభయం వుందని వారి నుంచి తనను కాపాడాలని సోషల్ మీడియాలో వైరల్ అయిన సంఘటన విదితమే. అంతేకాకుండా రామకృష్ణ పలుసార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందించక పోవడంపై ఉన్నతాధికారులు సిఐ శ్రీనివాసులు సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలిసింది.

# ప్రజా సమస్యలపై ప్రభుత్వ వైఖరి మారాలి

- ప్రభుత్వ కార్యాలయాల ముట్టడికైనా వెనుకాడం
- సిపిఎం చిత్తూరు జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు

**ప్రజాశక్తి- పూతలపట్టు:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు తొమ్మిది నెలలుగా గడుస్తున్నా ప్రజా సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని, వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, లేకుంటే ప్రభుత్వ కార్యాలయాల ముట్టడికి వెనుకాడబోమని సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్రను మండలంలోని ఎం బండపల్లిలో శనివారం ఉదయం నిర్వహించారు. రోడ్లు, మురుగునీటి కాలువలు, తాగునీరు వసతి, గృహాల కల్పన, నూతన బియ్యం కార్డులు, దీర్ఘకాలిక భూ సమస్యలు వంటి అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా.. ప్రభుత్వం ఏమి పట్టినట్టు వ్యవహరించడంపై ఆయన మండి పడ్డారు. జాతీయ రహదారి పక్కన ఉన్న ఎం బండపల్లి గ్రామం మరింత దారుణంగా వుందన్నారు. ఇక్కడ నిర్వహించిన కార్యక్ర మానికి గ్రామంలోని మహిళ లు పెద్ద ఎత్తున సంఘీభావం తెలపడమే ఎందుకు నిదర్శనం అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్రల్లో ప్రజలు పాల్గొని తమ సమస్యలను సిపిఎం నాయకులు దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి సిపిఎం నిరంతరం కృషి చేస్తుందని.. అవసరమైతే ప్రభుత్వ కార్యాలయాల ముట్టడికి వెనుకాడ బోమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కే సురేంద్ర, సిపిఎం మండల కార్యదర్శి జ్యోతిరావు, నాయకులు అయ్యప్ప కాలనీ మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.



పూతలపట్టు మండలంలో ప్రజా చైతన్య యాత్రలో పాల్గొన్న సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు



పలమనేరులో

**పలమనేరు:** పలమనేరులో స్థానిక సమస్యలు పరిష్కారానికి సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా శనివారం స్థానిక ఆర్ కె వీధిలో యాత్ర ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు మాట్లాడుతూ మసీదు వీధిలో మంచినీటి సమస్య తీవ్రంగా వుందని తమ దృష్టికి తెచ్చారని మున్సిపల్ అధికారులు వెంటనే నీటి సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీ స్థలాల్లో చెత్తను వేయడంతో దోమలు విపరీతంగా వున్నాయని, కొంత మందికి ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి స్థానిక సమస్యలపై సిపిఎం ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని తమ సమస్యలు తెలపాలన్నారు. యాత్ర సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలు సిపిఎం నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా సమస్యలను గుర్తించి ప్రభుత్వం, అధికారులు దృష్టికి తీసుకెళతామని తెలిపారు. వారు జోక్యం చేసుకొని యాత్ర సందర్భంగా వచ్చిన స్థానిక సంస్థలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గిరిధర్ గుప్తా, రాజా, ఈశ్వరయ్య, జయంతి, ధనమ్మ, లక్ష్మయ్య, నందిని కాలనీల మహిళలు పాల్గొన్నారు.

## సచివాలయం తనిఖీ



సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న ఐసిడిస్ పీడీ

**ప్రజాశక్తి -రొంపిచర్ల :** రొంపిచర్ల మండలం బండ కింద పల్లి గ్రామ సచివాలయాన్ని స్పెషల్ ఆఫీసర్, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్ట ర్ శనివారం తనిఖీ చేసి రికార్డులు పరిశీలిం చారు. కార్యాలయ నిర్వహణ, రికార్డుల విధానం, బాత్ రూమ్ ల నిర్వహణ గురించి సలహాలు, సూచనలు ఇచ్చారు. సచివాలయ సిబ్బంది హాజరు, పి4 సర్వే, వర్క్ ఫ్రం హోం, వక్ఫ్ బోర్డ్ భూములు, రీ సర్వే తదితర అంశాల గురించి ఆరా తీశారు. మిస్సింగ్ సిటిజెన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆన్ గోయింగ్ సబ్జెక్ట్ పై సమీక్ష నిర్వహిం చారు. పంచాయతీ కార్యదర్శి వెంకట రమణకు ఈ కార్యక్ర మాన్నింటిపై సూచనలు ఇచ్చి, ఈసారి కార్యా లయాన్ని సందర్శిస్తే నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు.



## మహిళల భద్రత కోసం ఆరు శక్తి టీమ్‌లు

**ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్:** మహిళల భద్రత కోసం ఆరు శక్తి టీమ్ బృందాలను పోలీస్‌శాఖ ఏర్పాటు చేసింది. ఈ మేరకు శనివారం శక్తి టీమ్ బృందాలను మహిళా పోలీస్ స్టేషన్ వద్ద ప్రారంభించారు. ఈ మేరకు చిత్తూరు సబ్-డివిజన్ 3, నగరి 1, కుప్పం - 1, పలమనేరు 1 శక్తి టీమ్ బృందాలు పని చేయనున్నాయి. ఒక్కో బృందంలో ఎస్సై, ఏఎస్సై నేతత్వంలో ఏడుగురు సభ్యులతో టీమ్‌లు ఏర్పాటు చేశారు.

**మహిళలపై వేధింపులను అరికట్టేందుకు శక్తి టీమ్స్**

ఎస్పి ఆదేశాల మేరకు శక్తి టీమ్స్, నోడల్ అధికారిగా అదనపు ఎస్పీ ఇన్‌ఛార్జ్‌గా మహిళా డీఎస్పీలు వ్యవహరిస్తారు. ప్రతి మహిళా 'శక్తి యాప్' ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన శక్తి టీమ్‌లను అడిషనల్ ఎస్పీ రాజశేఖర్‌రావు, మహిళా డిస్పీ విజయశేఖర్, డిఎస్పీ సాయినాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ...మహిళలపై జరుగుతున్న దాడులు, ఆకతాయిల వేధింపులను నియంత్రించేందుకు, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'శక్తి' యాప్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రత్యేకంగా శక్తి టీమ్స్ ను నియమించామన్నారు. రాష్ట్రంలో మహిళల పట్ల ఎటువంటి దాడులు, అఘాయిత్యాలు, వేధింపులు లేకుండా చేసేందుకుగాను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 'శక్తి టీమ్స్' ను జిల్లాలో ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, పార్కులు, ఆర్టీసీ బస్టాండ్లు, ముఖ్య కూడళ్లను మఫ్టీలో నిఘా పెడతామన్నారు. మహిళలను వేధించే ఆకతాయిలను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు చేపడతారన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఆరు బృందాలు చిత్తూరు - 3, నగరి 1, కుప్పం 1, పలమనేరు 1 సబ్ డివిజన్లలో విధులు నిర్వర్తిస్తాయన్నారు. అదనపు ఎస్పీ నోడల్ అధికారిగా ఉన్న ఈ టీమ్స్ లో ఎస్సై, ఏఎస్ఐ నేతత్వంలో ఇద్దరు మహిళా సిబ్బంది, నలుగురు కానిస్టేబుళ్లు మొతం ఏడుగురు సభ్యులు ఉంటారన్నారు. ఈ బందాలు మఫ్టీలో విధులు నిర్వహిస్తాయన్నారు. ఆపద సమయంలో శక్తి యాప్ నకు వచ్చే ఎస్ఓఎస్‌కాల్స్, డయల్ 112, 100 కాల్స్ తో సంఘటన స్థలానికి ఈ టీమ్స్ వెళతాయన్నారు. కాల్స్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టేలా దిశానిర్దేశం చేశారు. మహిళలకు రక్షణగా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి మొబైల్ యాప్ పట్ల ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించేలా సూచనలు చేశామన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ ఏవిధంగా పని చేస్తుందన్న విషయాన్ని మహిళలకు వివరించేలా శక్తి టీమ్స్ పని చేయనున్నట్లు తెలిపారు.

## చలివేంద్రం ప్రారంభించిన డిఎస్‌పి

**ప్రజాశక్తి -కార్వేటినగరం :** కార్వేటినగరం పోలీస్ స్టేషన్ వద్ద నగరి డిఎస్పి సయ్యద్ మహమ్మద్ అజీజ్ శనివారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ చిత్తూరు ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం కార్వేటినగరం లో వేసవి దృష్ట్యా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ఒక్కరూ చిన్న పెద్ద తేడా లేకుండా ఎండాకాలం తాగునీరు ఎక్కువగా తాగాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా చలివేంద్రంలో అందరికీ మజ్జిగ పంపిణీ చేశారు. అవసరమైన చోట్ల చలివేంద్రాన్ని ప్రారంభిస్తామని ఎండలో చిన్న పిల్లలు, ముసలివారు తిరగకూడదని పిలుపు నిచ్చారు. చలివేంద్రంలో 24 గంటలు నీళ్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. బస్టాపులు వద్ద, బ్యాంకుల వద్ద, తాగునీటిని ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. అనంతరం డిఎస్పి కార్వేటినగరం సిఐ, ఎస్ఐ, చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మొక్కలు నాటి సంరక్షించండి: డిఎస్‌పి



మొక్కలు నాటుతున్న డిఎస్‌పి సయ్యద్ మహమ్మద్ అజీజ్

**ప్రజాశక్తి -కార్వేటినగరం :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నగరి డిఎస్పి సయ్యద్ మహమ్మద్ అజీజ్ పిలుపు నిచ్చారు. శనివారం కార్వేటినగరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే బాధ్యత తీసుకోవాలన్నారు. ఆ మొక్క పెద్దదై మనకు ఎన్నో ప్రయోజనాలు కలిగిస్తుందన్నారు. మొక్క పెద్దదైన చోట మంచి వాతావరణంలో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ప్రతి ఇంట ప్రతి కళాశాల పాఠశాలలో మొక్కలు నాటలని డిఎస్పి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజకుమార్, ఏఎస్ఐ లో మునికృష్ణ, పోలీసులు పాల్గొన్నారు.

## కాణిపాకం ఆలయాన్ని దర్శించుకున్న జిల్లా ప్రత్యేక అధికారి

**ప్రజాశక్తి -ఐరాల:** జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణలో భాగంగా జిల్లాకు విచ్చేసిన జిల్లా ప్రత్యేక అధికారి కెవి ఎన్ చక్రధర్ బాబు, ఇన్‌ఛార్జి కలెక్టర్ జి విద్యాధరితో కలసి శనివారం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని దర్శించు కున్నారు. దర్శనానంతరం జిల్లా ప్రత్యేక అధికారి మొదట ఆలయ అతిథి గృహానికి చేరుకోగా ఆలయ ఈఓ పెంచల కిశోర్, ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. జిల్లా ప్రత్యేక అధికారికి వేద పండితు లు వేద ఆశీర్వా దం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు. చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు, ఐరాల తహశీల్దా రు మహేష్ కుమార్, ఆలయ ఏ ఈ ఓ కృష్ణా రెడ్డి, రవీంద్ర బాబు పాల్గొన్నారు.



వినాయకుని చిత్రపటం బహూకరిస్తున్న ఆలయాధికారి

# పది పరీక్షల ఏర్పాట్లు పూర్తి

- రేపటి నుండి ప్రారంభం
- 22,413 మంది విద్యార్థులు
- 118 పరీక్షా కేంద్రాలు

**ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్:**

సోమవారం నుండీ ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షా ఏర్పాట్లు జిల్లా అధికార యంత్రాగం పూర్తి చేసింది. చిత్తూరులో సోమవారం ఈ నెల 17వ తేది నుండీ ఏప్రిల్ 1వ తేది వరకు పది పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం ఏర్పాట్లు పూర్తి చేసిన్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. జిల్లాలోని 22,413 విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో పదోతరగతి పరీక్షలు రాస్తుండగా ఇందులో 118 పరీక్షా కేంద్రాల్లో రెగ్యులర్ విద్యార్థులు, 20 పరీక్షా కేంద్రాల్లో ఓపెన్ స్కూలు విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు.

**మాల్ ప్రాక్టీసుపై కఠిన చర్యలు**

పది పరీక్షలు పకడ్బందీ నిర్వహణకు పరీక్ష సమస్యాత్మక పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. మాల్‌ప్రాక్టీసుకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. పరీక్షా కేంద్రాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎస్ఎస్ సి రెగ్యులర్ పరీక్షలకు సంబంధించి 8, ఓపెన్ స్కూళ్లకు సంబంధించి 5 ఫ్లయింగ్ స్క్వాడ్ లు, 40 సెంటర్లలో సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు ఏర్పాటు చేస్తున్నారు. 37 స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేసి కస్టోడియల్ అధికారులను నియమించారు.

**అర్థ గంట ముందు చేరుకోవాలి**

పరీక్షా సమయం ఉదయం 9.30 గంటల నుండీ మధ్యాహ్నం 12.45 గంట వరకు నిర్వహించ నున్నారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులు అర్థ గంట ముందు పరీక్షా కేంద్రం వద్దకు హాల్‌టికెట్స్‌తో చేరుకొని కేటాయించిన సీటును ముందుగా చూసుకోవాలి. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా ఏ పి ఎస్ ఆర్ టి సి బస్‌లు ఏర్పాటు చేస్తున్నారు. హాల్ టికెట్ చూపించి బస్ సౌకర్యం పొందవచ్చు. ఒక్కొక్క పరీక్షా కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్‌ను నియమించారు. సోమవారం నుండీ నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు 118 సెంటర్లలో 20,954 మంది రెగ్యులర్, 294 మంది ప్రైవేట్ విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. దీంతో పాటు 20 పరీక్షా కేంద్రాలలో 1,165 మంది ఓపెన్ స్కూల్ విద్యార్థులు మొత్తం 22,413 మంది హాజరుకాను న్నారన్నారు. పరీక్ష ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతుందని, ఓపెన్ స్కూల్ పరీక్షలు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 వరకు నిర్వహిస్తారు. విద్యార్థులు ఉదయం 9.30 లోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. పరీక్షా సమయంలో కేంద్రాల వద్ద 163 భారత న్యాయ సంహిత నియమాలు వర్తిస్తాయి. ఇందులో భాగంగా జిరాక్స్ సెంటర్లు మూసివేయనున్నారు. పరీక్షా కేంద్రాలలోకి విద్యార్థులు, ఇన్విజిలేటర్లు సహా ఎవరూ ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకుని వెళ్లకూడదు. ఎస్ ఎస్ సి రెగ్యులర్ పరీక్షలకు సంబంధించి 8, ఓపెన్ స్కూళ్లకు సంబంధించి 5 ఫ్లయింగ్ స్క్వాడ్ లు, 40 సెంటర్లలో సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేస్తున్నారు. 37 స్టోరేజ్ పాయింట్లు లకు కస్టోడియల్ అధికారులను నియమించారు.



మాట్లాడుతున్న విద్యాధికారులు

# మధురమలై కొండలు అగ్నికి ఆహుతి

- వేల ఎకరాల్లో పచ్చదనం కనుమరుగు
- ప్రాణాలు కోల్పోతున్న మూగజీవాలు
- అవగాహన కల్పించని అటవీశాఖ

**ప్రజాశక్తి -సోమల:** సోమల మండలం ఇరికిపెంట పంచాయతీ పరిధిలోని మధురమలై కొండలు శనివారం సాయంత్రం ఆకతాయిలు రగిలించిన మంటల కారణంగా వేల ఎకరాలలో అటవీ సంపద కాలి బూడిదైంది. సోమల చౌడేపల్లి ప్రధాన రహదారి పక్కనే ఉన్న మధురమలై కొండలు అగ్నికి ఆహుతి అవుతూ ఉండడం రహదారిపై వెళ్లే వారు చూసి ఆవేదన చెందడం కనిపించింది. పచ్చని కొండలు ఆకతాయిలు చేసే దుశ్చర్యల కారణంగా కాలి బూడిద గుట్టలుగా మారుతున్నాయని పచ్చని చెట్లు పక్షులు, జంతువులు వన మూలికలు అగ్నికి ఆహుతి అవుతున్నా అటవీ శాఖ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఈ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏడాది వేసవి రావడం పచ్చని కొండలకు అగ్గిపెట్టి కాల్చి బూడిద చేయడం రివాజుగా మారుతోందని అటవీ సమీప గ్రామాల ప్రజలకు, గొర్రెల కాపరులకు అటవీ శాఖ సిబ్బంది అవగాహన కల్పించి గ్రామసభలు నిర్వహించి అటవీ సంపదను కాపాడుకోవాల్సిన అవసరం గురించి తెలపాల్సి ఉండగా అటువంటి కార్యక్రమాలు ఎక్కడా చేపట్టిన దాఖలాలు లేకపోవడం గమనార్హం. గోడ పత్రికలు గ్రామాలలో అతికించడం, అడవికి నిప్పు మానవాళికి ముప్పు అన్న నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి అటవీ సంపదను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇకనైనా అటవీ శాఖ వారు ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామ సభలు నిర్వహించి అడవికి నిప్పు పెట్టే వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



అగ్నికి ఆహుతి అవుతున్న మధురమలై కొండ

# ఆదమరిస్తే అంతే గతి!

- అస్తవ్యస్త రహదారి
- ఐదు కిలోమీటర్ల పొడవునా ఇదే స్థితి
- కంకరతేలి నిత్యం ప్రమాదాలు
- బాగు చేయాలని వినతి



**ప్రజాశక్తి- వెదురుకుప్పం:** ఆ దారిలో ప్రయాణ మంటే సాహసోపేతమే.. ఏ మాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా ఇంతే గతి..కంకర తేలి గుంతల మయమై పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. కొత్తవారు గ్రామాలకొస్తే గాయాలపాలై తిరిగి వెళుతున్నారని ఇక్కడి వాసులు వాపోతున్నారు..ఎరు ఎలక్షన్లో ఏ నాయకులు వచ్చినా ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

జిడి నెల్లూరు నియోజకవర్గం వెదురు కుప్పం మండలం మాంబేడు గ్రామం నుండి కసవనూరు వరకు లింకు రోడ్డు ఏర్పాటై ఏళ్ల గడుస్తోంది.. పచ్చికాపలం - కార్వేటినగరం జాతీయ రహదారిలో మాంబేడు సూచిక బోర్డు ఉంటుంది. అక్కడి నుంచి ప్రారంభమైన ఈ లింకు రోడ్డు కసవనూరు వరకు పది గ్రామాల మీదుగా వెళుతుంది.

**సమస్యల గ్రామాల రోడ్లు ఇవే..**

చిన్నమ్మరెడ్డి కండ్రిగ, వెంకటరెడ్డి కండ్రిగ, ...ఉదయం నిర్వహించారు.



తేలి గుంతలు ఏర్పడ్డాయి. ఈ రహదారిలో రాకపోకలు సాగిస్తున్న పది గ్రామాల ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు.

**సౌకర్యవంత రోడ్డు ఏర్పాటు చేయాలి**



మాంబేడు రోడ్డు నుంచి కార్వేటినగరం లో కలిసే లింకు రోడ్డు వరకు మొత్తం కంకర తేలింది. ఈ రోడ్డుపై వెళ్లాంటే నరకప్రాయంగా మారింది. ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి రోడ్డును బాగు చేయాలి. రాకపోకలకు సౌకర్య వంతంగా ఏర్పాట్లు చేయాలి..

-జయచంద్రయ్య, మాంబేడు, వెదురుకుప్పం మండలం.

**రోడ్డును బాగు చేయాలి**



రోడ్డు మొత్తం గచ్చు తేలిపోయింది. ఎక్కడ చూసినా గుంతలే...వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాలి.. ఈ రోడ్డులో తారురోడ్డు వేయాలి.. అప్పుడే ఇబ్బంది లేకుండా వుంటుంది.. భయం లేకుండా ఇంటికి చేరుతాం..

- నాథముని, మాంబేడు, వెదురుకుప్పం మండలం.

**నడవలేకపోతున్నాం..**

రోడ్డు మొత్తం గుంతలు తేలాయి.. పొలం దగ్గరికి వెళ్లాలన్నా ఇబ్బందిగా వుంది. కాళ్లకు చెప్పులు లేకుండా వెళితే కాళ్లు గాయాలై పుండ్లు పడుతున్నాయి. నడవడం కష్టంగా మారింది. మట్టి రోడ్డుగా వున్నప్పుడే బాగుండేది.. ఈ రోడ్డును సరిచేయాలి..

- చెంగల్ పండు, మాంబేడు, వెదురుకుప్పం పంచాయతీ.

## సాంకేతిక విజ్ఞాన ప్రదర్శన


విద్యార్థులతో కరస్పాండెంట్ రవీంద్రబాబు

**ప్రజాశక్తి -గంగవరం:** మండలంలోని మదర్ థెరిసా విద్యా సంస్థల్లో ఇంజనీరింగ్ విద్యార్థులు శనివారం సాంకేతిక విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారని ఆ కళాశాల కరస్పాండెంట్ రవీంద్ర బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ సమాజానికి ఉపయోగ పడే ఆవిష్కరణలు తమ కళాశాలలో నిర్వహించడం గర్వించదగ్గ విషయమని విద్యార్థులు తమ ఆలోచనలకు పదును పెట్టి నూతన పద్ధతులను తమ గురువుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే కాక తమ లక్ష్యాలను చేరుకున్నారన్నారు. విద్యార్థి సాధన, శోధన ప్రేరణ లాంటి విషయాలను తెలుసుకునేందుకు తమ కళాశాల ఒక వేదిక అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ అధికారి రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

## గ్రానైట్ వాహనాల సీజ్

**జరిమానా విధింపు**

**ప్రజాశక్తి - శాంతిపురం:** శాంతిపురం మండలంలో అక్రమంగా గ్రానైట్ తరలింపును రాళ్ళబూదుగూరు పోలీసులు అడ్డుకున్నారు. శాంతిపురం మండలంలో ఈ నెల 5వ తేదీ కుప్పం రూరల్ సర్కిల్ సీఐ జె మల్లేష్ యాదవ్, రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఐ. నరేష్ నేతృత్వంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసు సిబ్బంది శాంతిపురం మండలంలో ఆక్రమంగా తరలిస్తున్న నాలుగు గ్రానైట్ లారీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వాహనాల వివరాలను సంబంధిత శాఖలకు తెలపడంతో సంబంధిత గనుల శాఖ అధికారులు 9,92,066 రూపాయలు, విక్రయ పన్ను శాఖ అధికారులు 3,00,000 రూపాయలు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ 3,99,800 రూపాయలను ఆ నాలుగు వాహనాలకు జరిమానా విధించారు. జరిమానా సొమ్ము చెల్లించి అనంతరం గ్రానైట్ వాహనాలను శనివారం వారికి అప్పగించారు. మొత్తం జరిమానా రూపంలో 16,91,866 విధించారు. ఎవరైనా గ్రానైట్ ను అక్రమంగా తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, రాతి దిమ్మెల తరలింపుకు అవసరమైన అన్ని పత్రాలు ఉంచుకొని గ్రానైట్‌ను తరలించాలని రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ హెచ్చరించారు.


పోలీసులు సీజ్ చేసిన అక్రమ గ్రానైట్ లారీ

## క్రైం న్యూస్

### విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి



**ప్రజాశక్తి-పెద్దపంజాణి:** విద్యుత్ షాక్ తో ఛత్తీస్ ఘడ్‌కు చెందిన కిరసాయ్ యాదవ్ (24) మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి మండలంలోని చీకలదిన్నేపల్లి సమీపంలోని ఓ పౌల్ట్రీ ఫారం లో వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు..ఛత్తీస్ ఘడ్‌కు చెందిన సంతూ యాదవ్ కుమారుడు కిరసాయ్ యాదవ్ సుమారు 6 నెలల క్రితం కూలీ పనులు కోసం ఇక్కడ పౌల్ట్రీ ఫారంలో చేరాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం పౌల్ట్రీ ఫారంలో ఫ్యాన్లు తిరగలేదని కిరసాయ్ యాదవ్ చూస్తుంటే ప్రమాదవశాత్తు విద్యుత్ శాఖకు గురై అపస్మారక స్థితిలో పడిపోయాడు. విషయం గుర్తించిన పౌల్ట్రీ ఫారం కూలీలు 108తో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో కిరసాయ్ యాదవ్ మృతి చెందినట్లు తెలిపారు. పౌల్ట్రీ ఫారం మేనేజర్ ఫిర్యాదు మేరకు కిరసాయ్ యాదవ్ మృతదేహాన్ని పలమనేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.


ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

### ప్రకృతి వ్యవసాయంపై అవగాహనా సదస్సు

**ప్రజాశక్తి - యాదమరి:** యాదమరి మండలం జోడి చింతల సింధియా సూచి సంస్థ ఆధ్వర్యంలో వాతావరణ మార్పులు ప్రకృతి వ్యవసాయంపై మహిళలకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించామని సింధియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అబ్రహం, సుచి సంస్థ అది నేతలు పాల్ విజయ్ కుమార్, గ్లోరీ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అధికారి వేణు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వేణు, అగ్రికల్చర్ ఆఫీసర్ సరిత, అనిత ఏపీఓ బాల మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడును సాధించడానికి రసాయనిక ఎరువులు బదులు సేంద్రియ ఎరువులు రసాయనిక మందులు బదులు బయో ఫెర్టిలైజర్ ఉపయోగించాలని ఆర్గనిక్ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సింధియా ఆంధ్ర కోఆర్డినేటర్ కరుణానిధి సుచి సిబ్బంది వరదరాజులు జాన్సన్ జాకప్, ధనలక్ష్మి, సామ్సన్, ఆనంద్ కుమార్ , ఎంఎస్ మనీ, డి చిన్నయ్య, సిబ్బంది, మహిళలు వ్యవసాయ దారులు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబానికి పరామర్శ

**ప్రజాశక్తి -పలమనేరు:** హత్యకు గురైన టిడిపి నాయకుడి కుటుంబాన్ని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి పార్టీ అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. మదనపల్లె ఆస్పత్రిలో వుంచిన రామకృష్ణ మృతదేహాన్ని ఆయన పరిశీలించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ వైసిపి నేతలు కక్షపూరిత రాజకీయాలను వీడలేదన్నారు. రామకృష్ణ మృతికి పోలీసుల నిర్లక్ష్య వైఖరే కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి చల్లా రామచంద్ర, తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, పుంగనూరు, మదనపల్లి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా వినియోగదారుల హక్కుల దినోత్సవం

**ప్రజాశక్తి- పలమనేరు:** పలమనేరు ప్రభుత్వ ఎస్వీసి ఆర్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం కళాశాల వాణిజ్య విభాగం, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో కళాశాల వాణిజ్య విభాగాధిపతి డాక్టర్ చిదంబరం మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు బాధ్యతలను వివరంగా విశదీకరించారు. వాణిజ్యశాస్త్ర సీనియర్ అధ్యాపకులు డాక్టర్ కే నందీశ్వర మాట్లాడుతూ అంతర్జాతీయ వినియోగదారుల హక్కులు, పరిరక్షణ, ఆవశ్యకత, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షణ్ముగం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకటేష్ బాబు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్డు మెంబరుపై దాడి

**తీవ్ర గాయాలతో చికిత్స**


బాధితులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ

**ప్రజాశక్తి -గంగవరం:** గంగవరం పంచాయతీ డ్రైవర్స్ కాలనీలో నివసిస్తున్న వైసిపి నాయకుడు బాబు, అతని భార్య వార్డు కౌన్సిలర్ విజయ కుమారుడు దిలీప్ లపై అదే కాలనీకి చెందిన రవి, శివ మరి కొంతమంది కలిసి వేట కొడవళ్లతో, కర్రలతో దాడి చేసి, తీవ్రంగా గాయపరిచారు. మహిళ అని కూడా చూడకుండా చితక బాదినట్లు బాధితులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వెంకట గౌడ్ ఆస్పత్రికి చేరుకొని బాబుని, వార్డు కౌన్సిలర్ విజయని పరామర్శించారు. వైసిపి కుటుంబ సభ్యులందరూ మీకు అండగా ఉంటారని ధైర్యం చెప్పారు. దుండగులుపై కఠిన చర్యలు తీసుకోవాలని తన ఫోను ద్వారా ఎస్పిని కోరారు. దాడులు ఇలాగే కొనసాగితే సహించేది లేదని, పోలీసులు శాంతిభద్రతలకు కాపాడకుంటే చర్యకు ప్రతి చర్య కచ్చితంగా ఉంటుందని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితంగా ప్రతి ఒక్కరికి వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు. అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్న అధికారులు ఎక్కడ ఉన్నా తప్పించుకోలేరని తెలిపారు.

## జిల్లా గౌడ సంఘ గౌరవ అధ్యక్షులుగా గోపి గౌడు

**ప్రజాశక్తి -బంగారు పాళ్యం:** చిత్తూరు జిల్లా గౌడ సంఘ అధ్యక్షులుగా గోపీని ఎన్నుకున్నట్టు రాష్ట్ర గౌడ సంఘం కార్యదర్శి బుస నాగరాజు గౌడ్ పేర్కొన్నారు. శనివారం మండలంలో ని వజ్రాలపురం బోయకొండ గంగమ్మ ఆలయంలో గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళన జిల్లా గౌడ్ సంఘ అధ్యక్షులు మద్దిలేటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులను కేటాయించిందని ఈ షాపుల్లో గౌడ కులస్తులు సంఘాల గా ఏర్పడి మద్యం షాపులను నడుపుతున్నారన్నారు అనంతరం గౌడ సంఘ జిల్లా అధ్యక్షులుగా గోపిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన గోపి గౌడ మాట్లాడుతూ గౌడ కులస్తుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు అట్లూరి శ్రీనివాసులు గౌడు తుమ్మల గోపి మహేంద్ర గౌడు నీరజక్షల గౌడ్ ప్రసాద్ గౌడ్ లేబాకుల మురళి గౌడ్ ప్రకాష్ గౌడ్ పలువురు గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## తాగునీటి పైపు లైన్ ఏర్పాటు

**ప్రజాశక్తి -సోమల:** మండల కేంద్రమైన సోమల పంచాయతీ దిడ్డివారిపల్లి గ్రామానికి చెందిన దాసరి గూడెంలోని 25 కుటుంబాల వారికి తాగునీటి సరఫరా చేసే పైప్ లైన్ రంధ్రాలు పడి ధ్వంసం కావడంతో నూతన పైప్ లైన్ ఏర్పాటు చేయడానికి శనివారం సాయంత్రం జెసిబి, కూలీల ద్వారా గుంత తవ్వారు. ఎంపీడీవో నారాయణ మాట్లాడుతూ గతంలోని పైప్ లైన్ పూర్తిగా ధ్వంసం కావడం గ్రామస్తులకు తాగునీరు సరఫరా కాకపోవడంతో గుర్తించి ఆర్డబ్ల్యూఎస్ డీఈ, ఆర్డబ్ల్యూఎస్ జేఈ ఇటీవల గ్రామాన్ని సందర్శించి నూతన పైప్ లైన్ ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు చేశారని అందులో భాగంగా గాడి తవ్వి నూతన పైపులైన్ ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీరు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయశంకర్, ఆనంద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యా సామగ్రి పంపిణీ



**ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు:** మండలంలోని ముక్కళతూరు జెడ్పీ హైస్కూల్లో శనివారం విద్య సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు సేవ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి విద్యా సామగ్రి పంపిణీ చేసి పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేసి 10 తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలో ఒత్తిడికి గురికాకుండా బాగా చదువుకొని మంచి మార్కులతో పాస్ కావాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రాజేష్, ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి, టీచర్లు చంద్రశేఖర్ రెడ్డి, లోకనాథరెడ్డి, లక్ష్మీ నాథం, నాగేశ్వరరావు, సునీల్ కుమార్, ఫైరాజ్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

**విజయపురం:** మండలంలోని శ్రీహరిపురం ఉన్నత పాఠశాలలోని పదవతరగతి విద్యార్థులు 29 వందికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్ఞానప్రకాష్ చేతులు మీదుగా రిటైర్ ఉపాధ్యాయులు చంద్రయ్య ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్, జామెంట్రీ బాక్సు పంపిణీ చేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్ర మంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సదస్సుకు తమిళ సహాయ ఆచార్యులు

**ప్రజాశక్తి-గుడిపల్లి:** ఈ నెల 16వ తేదీ నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సులో ద్రావిడ విశ్వవిద్యాలయం తమిళ శాఖ సహాయ ఆచార్యులు డా.గణేష్ మూర్తి వైరముత్తు జీవితం రచనలపై వ్యాసం సమర్పిస్తున్నారు. ఈ కార్యక్రమం చెన్నై లీలా ప్యాలస్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే స్టాలిన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో దేశ విదేశాల్లో లోని ప్రముఖులు, పండితులు హాజరవుతున్నారు.

## ముగిసిన బ్రహ్మోత్సవాలు

**ప్రజాశక్తి -సోమల:** సోమల మండలం ఆవుల పల్లె గ్రామంలో వెలసిన ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం సాయంత్రం శయనోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక అలంకరణ చేసి ఊయలపై పరుండబెట్టి శయనోత్సవం నిర్వహించారు. దీంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయని ఆలయ అర్చకులు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు.

## ఘనంగా విజయం బిజినెస్ స్కూలు గ్రాడ్యుయేషన్ డే

**ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్:** విజయం గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఎంబిఏ, ఎంసీఏ 2022-24 విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డేను శనివారం ఘనంగా, ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రావిటా ఇండియా లిమిటెడ్ వైస్ ప్రసిడెంట్ శర్మ, విజయం గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ తేజోమూర్తి, అకడమిక్ డైరెక్టర్, డాక్టర్ శైలజామూర్తి, గౌరవ అతిథిగా విజయం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జీవరత్నం నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ కార్పొరేట్ ప్రపంచంలో అనుకూలత, నిరంతర అభ్యాసం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విద్యార్థులు సవాళ్లను స్వీకరించి, వారి కెరీర్‌లో రాణించడానికి వారి జ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని ఆయన ప్రోత్సహించారు. డాక్టర్ తేజోమూర్తి మాట్లాడుతూ విద్యా నైపుణ్యం, సమగ్ర అభివద్ధికి సంస్థ నిబద్ధతను వివరించారు. ఆయన గ్రాడ్యుయేట్లను అభినందించారు. వారి వృత్తిపరమైన ప్రయాణాలలో సమగ్రత, పట్టుదలను నిలబెట్టుకోవాలని వారిని కోరారు. డాక్టర్ శైలజమూర్తి మాట్లాడుతూ భవిష్యత్ నాయకులను రూపొందించడంలో ఉన్నత విద్య పాత్ర గురించి తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థుల అంకితభావం విజయాలను ప్రశంసించారు.



## విద్యార్థులు సంకల్పంతో ముందుకు సాగాలి

**'వేము' ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవంలో ఎంపి ఉద్బోధ**

**ప్రజాశక్తి- పూతలపట్టు:** విద్యార్థులు సంకల్ప బలంతో ముందుకు సాగాలని చిత్తూరు ఎంపీ ప్రసాద్ రావు సూచించారు. శనివారం పూతలపట్టు మండలంలోని ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రస్తుత సమాజంలో దేశ భవిష్యత్తులో యువతది కీలక పాత్ర అని, దేశ భవిష్యత్తుకు అనుగుణంగా యువత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విలువలతో కూడిన విద్యను భావిపరులకు అందిస్తున్న వేము ఇంజనీరింగ్ కళాశాలను ఆయన కొనియాడారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని, కళాశాల చైర్మన్ చంద్రశేఖర నాయుడు, ప్రిన్సిపాల్ నవీన్ కిలారి పాల్గొన్నారు.



బహుమతులు అందిస్తున్న ఎంపీ ప్రసాదరావు

## రేపటి నుండి పది పరీక్షలు: ఎంఈవో

**ప్రజాశక్తి -బంగారుపాలెం:** పది పరీక్షలు సోమవారం నుండి జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 17 నుండి 31వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని మండలంలోని నాలుగు పరీక్షా కేంద్రాల్లో 810 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. బాలురు 425 మంది, బాలికలు 385 మంది పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు. మండలంలోని నాలుగు కేంద్రాల్లో జరుగుతాయని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ,ప్రభుత్వ జూనియర్ కళాశాల , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండ్ల కట్టమంచి, ఎస్టీ మేరీ ఉన్నత పాఠశాల కేంద్రాలుగా పరీక్షలు నిర్వహిస్తామని పరీక్షలకు నమోదు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు పరీక్ష సమయానికి కన్నా 30 నిమిషాల ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

**రొంపిచర్ల :** రొంపిచర్ల మండలంలో సోమవారం నుంచి నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ డి శ్రీనివాసులు తెలిపారు. మండలంలో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని మొత్తం 269 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు.

## సంత వేలం ద్వారా రూ.4.65 లక్షల ఆదాయం

**ప్రజాశక్తి- బంగారుపాళ్యం:** బంగారుపాలెం మండలం తగ్గు వారి పల్లి పంచాయతీ సంత వేలం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ సంత బహిరంగ వేలంలో పంచాయతీకి నాలుగు లక్షల 65 వేల రూపాయలు ఆదాయం వచ్చిందని తెలిపారు. రాబోవు ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ ఒకటో తేదీ నుండి 2026 మార్చి వరకు ఒక సంవత్సరానికి ఈవేలం ద్వారా సంతా రుసుంను వసూలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాణి, ప్రియ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు, గ్రామస్తులు జాకీర్ హుస్సేన్, షబ్బీర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముగిసిన స్నాతకోత్సవం

**ప్రజాశక్తి-కుప్పం రూరల్ :** కుప్పం మండల పరిధిలోని కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు నిర్వహించిన స్నాతకోత్సవం విజయవంతంగా ముగిసింది. కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు బిసి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కర్ణాటక బెంగళూరు లోని డిఆర్డిఏ శాస్త్రవేత్త డాక్టరు ఢిల్లీబాబు విజయకుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. స్నాతకోత్సవం 2024 వేడుకల సందర్భంగా 300 మంది విద్యార్థులు తమ జీవితంలో కీలక ఘట్టాన్ని పూర్తి చేసుకున్నట్లు ఆ కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథి ప్రసంగిస్తూ విద్యార్థులు ఉన్నత కలలను కనడానికి వెనుకాడ రాదని, వాటిని నిజం చేసుకోవడానికి ప్రతిక్షణం పరితపించాలని సూచించారు. డిగ్రీ పట్టా పొందడం గొప్ప విషయమని, జీవితంలో ఈరోజు మరిచిపోరాదని తెలిపారు. పట్టా చేత పట్టి జీవితంలో అడుగుపెడుతున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో సంస్థ వైస్ చైర్మన్ డా. ఎన్. సునీల్ రాజ్, సెక్రటరీ ఎన్. సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ డా. సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్ భాస్కరన్, విభాగ అధిపతులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


స్నాతకోత్సవంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

## ప్రజా ప్రతినిధులు అంటే అంత అలుసా?

**మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఆగ్రహం**

**ప్రజాశక్తి -శాంతిపురం :** 'ప్రజా ప్రతినిధులు అంటే అధికారులకు ఎందుకు అంత అలుసు? చెప్పిన పని చెయ్యరు.. విన్నవించిన సమస్యలు పరిష్కరించరు.. అలాంట ప్పుడు ఎందుకు సభలో సమావేశాలు నిర్వహించడం?' అంటూ గుంజార్లపల్లి సర్పంచ్ విజయరామరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం మండల సచివాలయంలో ఎంపీపీ వసుంధర అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధిపై అన్ని శాఖలపై చర్చించారు. ఉపాధి హామీ లో జరుగుతున్న పనులన్నీ యంత్రాల ద్వారా చేస్తున్నారని కెనమాకుల పల్లె సర్పంచ్ ఏవి జయరాం ఉపాధి హామీ సిబ్బంది ప్రశ్నించారు. వెలుగు కార్యాలయంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పొదుపు సంఘాల ద్వారా పొదుపు కట్టుకుంటున్న మహిళలకు సక్రమంగా లోన్లు ఇవ్వకుండా తిప్పిస్తున్నారు ?' అంటూ ఇలా ఎందుకు చేస్తున్నారని సీసీలు ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం ఎంతవరకు సమంజసమని గుంజార్లపల్లి సర్పంచ్ విజయరామరెడ్డి ధ్వజమెత్తారు. ఈ మధ్యకాలంలో అంగన్వాడీ కేంద్రాలకు మరుగుదొడ్లు మంజూరు అయ్యాయని వాటి నిర్మాణంలో నాణ్యత లేకుండా నిర్మించడం వల్ల పిల్లలు తీవ్ర అగచాట్లు పడుతున్నారని ఎంపిటిసి నామాలప్ప సభలో అధికారులు ప్రశ్నించారు. మండల కార్యవర్గం ఏర్పడి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు ఎలాంటి పురోగతి సాధించలేదని సభ్యులు అన్నారు. వివిధ శాఖలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాసుందర కోదండ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ సరస్వతి, స్థానిక సర్పంచ్ ఏవి జయరాం, ఎంపీడీవో కుమార్, తహశీల్దార్, అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు


పాలడెయిరీని ప్రారంభిస్తున్న సంగం డెయిరీ జీఎం వెంకటేశ్వర్లు

## పాల డెయిరీ ప్రారంభం

**ప్రజాశక్తి - రామకుప్పం:** మండలంలోని బందార్లపల్లిలో సంఘం పాల డెయిరీని మండల టిడిపి అధ్యక్షుడు ఆనంద రెడ్డి, పాల డెయిరీ జనరల్ మేనేజర్ వెంకటే శ్వర్లు శనివారం పూజలు చేపట్టి ప్రారంభించారు. మండలంలో పాల ఉత్పత్తి పెంచేందుకు కూటమి ప్రభుత్వం విరివిగా పాడి ఆవులు కొనుగోలుకు బ్యాంకు రుణాలు అందిస్తుందన్నారు. దీంతో రైతన్నలు ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ రావు, కోటేశ్వరరావు, వెంకటేష్, రవి, అనిల్, శ్రీనాథ్ రెడ్డి, బాలరాజు, సుబ్రి, మురళీమోహన్, పెరుమాళ్, సుబ్రహ్మణ్యం నియాజ్ పాల్గొన్నారు.

## కిండర్ గార్డెన్ జోన్ ప్రారంభం

**ప్రజాశక్తి -కుప్పం రూరల్ :** ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో కిండర్ గార్డెన్ యాక్టివిటీ తరగతి గదిని డెన్మార్క్ కు చెందిన ప్రొఫెసర్ పల్లె జెప్స్ సన్, ఐడిపిఎస్ చైర్మన్ బి.ఎం దయానిధి చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పల్లె జెప్స్ సన్ మాట్లాడుతూ కుప్పంలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలులో ఉన్న మౌలిక సదుపాయాలు, అధునాతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం డెన్మార్క్ ప్రమాణాలకు సమానంగా ఉందన్నారు. కుప్పం ప్రాంత విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించడం శుభ పరిణామం అన్నారు. చిన్నపిల్లలు విద్య, క్రీడల్లోనూ రాణించా లని కోరారు. అనంత రం పాఠశాలలో సాంస్కృతిక కార్యక్ర మంలో పాల్గొన్నారు. విద్యా ప్రమాణాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ అరుల్ రాజ్, మాలీన్ జస్టేసెన్, ఐ ఆర్ ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కిండర్ గార్డెన్‌ను ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ జెప్సన్

**CHANGE OF NAME**

I, EMPARALA YASWANTH (OLD NAME), S/o. KIRAN EMPARALA, E KOTTURU, PENUMURU, CHITTOOR-517126, ANDHRA PRADESH. I Changed My Name to EMPARALA YESWANTH. Henceforth, I will be Known as EMPARALA YESWANTH.

## ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణం కాపాడుదాం..

**ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ :** చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో శనివారం ' స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంహెచ్‌వో డాక్టరు లోకేష్ ఆధ్వర్యంలో అన్ని వార్డుల పరిధిలో ప్లాస్టిక్ నిషేధంపై ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. నగరంలోని బీసీ భవన్ నుంచి, మెసానిక్ మైదానం వరకు ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ముళ్లపొదులు తొలగించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. నగర కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, వార్డు పర్యావరణ, పారిశుద్ధ్య కార్యదర్శులు, మేస్త్రీలు, కార్మికులు పాల్గొన్నారు.

**ఐరాల:** ' స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర'లో భాగంగా జిల్లా ప్రత్యేక అధికారి చక్రధర్‌బాబు, జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ విద్యాధరి శనివారం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి, గ్రీన్ అంబాసిడర్లను సన్మానించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించు కోవాలని సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు, డిపిఆర్ సి కోఆర్డినేటర్ షణ్ముఖ రావ్, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, ఎంపీడీఓ ధనలక్ష్మి, తహశీల్దారు మహేష్ కుమార్, ఈఓపీఆర్డి కుసుమ కుమారి, ఆర్ డబ్ల్యూఎస్,పి ఆర్ ఏఈ లు నందకుమార్, జయ చంద్ర రెడ్డి,ఏపీఓ సంధ్యారాణి, సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి పాల్గొన్నారు.

**గంగాధర నెల్లూరు:** స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర'లో భాగంగా అగరమంగళం, విజం గ్రామ పంచాయతీల్లో ఎంపీడీఓ హరి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలం, గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, సచివాలయ సిబ్బంది పాలొన్నారు.

**పూతలపట్టు:** ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టడానికి అందరూ సహకరించాలని ఈవోపీఆర్డి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. శనివారం మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర'ను నిర్వహించారు. పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో మధురవాణి, ఏపిఎ సింగన్న, పంచాయతీ కార్యదర్శి రమణ మరి కొంతమంది అధికారులు పాల్గొన్నారు.

**కార్వేటినగరం :** కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మూడవ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్'లో భాగంగా ఎంపీడీవో టీ.చంద్రమౌళి ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ ఈవోపీఆర్డి నాగరత్నమ్మ పరిసరాలను శుభ్రం చేశారు. స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో సర్పంచ్ ధనంజయ వర్మ, ఆలయ అధికారి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పరిసరాలను శుభ్రం చేశారు.

**కుప్పం రూరల్ :** శనివారం కుప్పం అటవీశాఖ అధికారులు నాయనూరు అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామస్తుల సహకారంతో అటవీ ప్రాంతంలోని ప్లాస్టిక్ ఏరివేత నిర్వహించారు.

**సోమల:** పారిశుధ్యం పట్ల అవగాహన కలిగి పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో నారాయణ అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ బెన్ను రాజు, ఎంఈఓ శివరత్నమ్మ, పంచాయతీ కార్యదర్శులు కలిసి ర్యాలీ నిర్వహించి ప్రజలకు పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అనూష, రెవెన్యూ సిబ్బంది పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

**చిత్తూరు అర్బన్:** శనివారం జిల్లా కేంద్రమైన చిత్తూరులోని గాంధీ విగ్రహం, ఎస్‌టి బాలికల గురుకుల పాఠశాల, కలెక్టర్, నగరపాలక సంస్థ కార్యాలయం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంతో పాటు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో 'స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా ' ద్వారా పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు, స్వచ్ఛ ఆంధ్ర స్పెషల్ ఆఫీసర్ చక్రధర్ బాబు, చుడా ఛైర్మన్ కఠారి హేమలత , చిత్తూరు జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ విద్యాధరి , చిత్తూరు నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ , చిత్తూరు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ పాల్గొన్నారు.

### 'స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్రలో అధికారుల పిలుపు

**చిత్తూరు అర్బన్:** "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్'లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయం, ఏ.ఆర్ కార్యాలయం, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో "క్లీన్ అండ్ గ్రీన్'ను నిర్వహించారు. పోలీసు కార్యాలయం, ఏ.ఆర్ కార్యాలయం మరియు పోలీస్ స్టేషన్ల పరిసరాల్లో ఉన్న పిచ్చి మొక్కలను, పచ్చికను తొలగించడం, క్లీన్ అండ్ గ్రీన్ కార్యకలాపాలను చేపట్టడం, తద్వారా పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చారు.

**విజయపురం:** మండలంలో వాడ వాడలా స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ మండలంలోని పంచాయతీ కేంద్రాలలో, పాఠశాలల్లో నిర్వహించారు. రోడ్డు పక్కల చెత్తా చెదారం పరిశుభ్ర పరచడంతో పాటు, ర్యాలీ నిర్వహించారు. విజయపురంలో ఎంపీడీవో రాజేంద్ర, జిల్లా పంచాయతీ రాజ్ చాంబర్ అధ్యక్షుడు చుక్కా ధనుంజయయాదవ్, పంచాయతీ కార్యదర్శి సురేంద్రకుమార్ స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పంచా యతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు


బైరెడ్డిపల్లిలో

**బైరెడ్డిపల్లి:** పీహెచ్ సిలో అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ప్లాస్టిక్ వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇ కాంతమ్మ, టిడిపి నాయకులు, మాజీ ఎంపీటీసీ రమేష్, గోవింద స్వామి , లతీఫ్ రాజారెడ్డి ఏ డబ్ల్యూ ఎస్ వర్కర్లు, ఆశాలు, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

**పలమనేరు:** 'స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర' లో భాగంగా ప్లాస్టిక్ నిషేధం వార్డు సచివాలయ పరిధిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పలమనేరు పురపాలక సంఘ సిబ్బంది, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, కమిషనర్, ఎన్‌వి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**కుప్పం టౌన్ :** కుప్పం పట్టణం టీవీ రోడ్డు లోని ఉర్దూ పాఠశాలలో కమిషనర్ శ్రీనివాసరావు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర'ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కన్నన్, డాక్టర్ వెంకటేష్, గోపీనాథ్, రాజ్ కుమార్, ఆర్ ఆర్ రవి, శ్యామ్ సుందర్, ఉదయ్ కుమార్ ఒడియార్ పాల్గొన్నారు.

**రొంపిచర్ల:** రొంపిచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆవరణలో వైద్యులు డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

**రొంపిచర్ల:** రొంపిచర్ల మండలం బండ కిందపల్లె గ్రామ సచివాలయంలోస్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి ఇ. వెంకటరమణ ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వివో ఏ కె. లక్ష్మి, వీఆర్‌ఏలు ఇర్ఫాన్ అలీ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

**విజయపురం (నగరి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరిసరాల పరిశుభ్రతను నిర్వహించారు. కళాశాల ఆవరణలోని ప్లాస్టిక్ ను సేకరించారు. పోస్టర్ ప్రదర్శన, నినాదాలు చేశారు. వక్తృత్వం, క్విజ్ పోటీలు, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ డా. భాస్కర రాజు, కళాశాల స్వచ్ ఆంధ్ర కోఆర్డినేటర్ డా.గోపి పాల్గొన్నారు.

**గంగవరం:** మండలంలోని పత్తికొండ ఉప ఆరోగ్య కేంద్రం ఆవరణ పరిసర ప్రాంతాలలో డాక్టర్ మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జునరెడ్డి, డిఎంహెచ్‌వో మొక్కలు నాటారు.